ప్రజాశక్తి

బుధవారం 19 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మోటూరు హనుమంతరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ రంగారావు, ఎస్‌డి హనీఫ్

స్ఫూర్తిదాయక నేత 'మోటూరు'

ఎంహెచ్ వర్ధంతి సభలో డాక్టర్ ఎన్.రంగారావు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎంతో నిరాడంబరుడు.. సాదాసీదాగా ఉండే ఎంతో గొప్ప నేత మోటూరు హనుమంతరావు అని జెవివి సీనియర్ నేత డాక్టర్ ఎన్.రంగారావు కొనియాడారు. ఆయన ఉద్యమ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజాశక్తి వ్యవస్థాపక ఎడిటర్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగారావు మాట్లాడుతూ తాను వైద్య విద్యనభ్యసించే సమయంలోనే కమ్యూనిస్టు ఉద్యమాలు, సిద్ధాంతాల పట్ల ఆసక్తి పెంచుకోవడం జరిగిందన్నారు. మోటూరు హనుమంతరావు కుమార్తె డాక్టర్ టాన్యను వివాహం చేసుకున్నాక ఆయనతో మరింత అనుబంధం పెరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ చీలిపోయాక సిపిఎంకు తొలి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. ప్రజాశక్తి దినపత్రికను స్థాపించడంలోనూ, దాన్ని నడిపించడంలోనూ కీలక పాత్ర పోషించారన్నారు. ఎవరికి ఏ సాయం కావాలన్నా వెంటనే స్పందించేతత్వం ఆయనలో చూశానన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకోవడమే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ మోటూరు హనుమంతరావు ఉద్యమాలకు దిక్సూచిగా ఉన్నారన్నారు. గొప్ప రచయితగానూ, మార్గదర్శిగానూ ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ చీలినప్పుడు, ఇతర అనేక సందర్భాల్లో ఆయన రచనల ద్వారా పార్టీ క్యాడర్ సరైన మార్గంలో ▶ 2లో

మా సంగతేంటి.?

- దిక్కుతోచని స్థితిలో రాజీనామా చేసిన వాలంటీర్లు
- ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో రాజీనామా చేసిన వాళ్లు 7,984 మంది..

రాజీనామా చేసిన వాలంటీర్లు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల సమయంలో వైసిపి నేతల మాటలను నమ్మి తమ వాలంటీర్ల పోస్టులకు రాజీనామాలు చేసిన వాలంటీర్లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే తమకు ఎన్నికల్లో మేలు జరుగుతుందని నమ్మిన వైసిపి అధిష్టానం గడిచిన నాలుగేళ్ల కాలంలో అన్ని కార్యక్రమాలనూ వాలంటీర్ల ద్వారా నడిపింది. చివరికి ఎన్నికల్లో కూడా వాలంటీర్ల ద్వారానే బూత్ లెవల్‌లో ఓట్లను రాబట్టే ప్రయత్నాలకు పూనుకుంది. ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీతో పాటు ఇతర అన్ని రకాల విధులకు ఎన్నికల సంఘం వాలంటీర్లను పక్కన పెట్టింది. ఎన్నికల సమయంలో అన్ని విధాలా తమకు వాలంటీర్లు ఉపయోగపడతారని భావించిన వైసిపి నేతలు ఎన్నికల కమీషన్ నిర్ణయంతో డీలా పడ్డారు. ఎలాగయినా ఎన్నికల్లో వాలంటీర్ల సేవలు పొందాలనుకున్న వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు పలువురు వాలంటీర్లతో రాజీనామాలు చేయించారు. కొందరు రాజీనామా చేసేందుకు ఇష్టపడక పోయినా బలవంతంగా రాజీనామా చేయించారు. వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని తిరిగి విధుల్లో తీసుకుంటామని నమ్మబలికారు. ఇలా రాజీనామా చేసిన వాలంటీర్లకు కొంత మొత్తం నగదు చెల్లింపులు చేశారు. ఇలా బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో గ్రామీణ ప్రాంత వాలంటీర్లు 6,126 మంది, పట్టణ ప్రాంత వాలంటీర్లు 1,828 మంది రాజీనామాలు చేశారు. కానీ ఎన్నికల్లో టిడిపి కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు సీన్ రివర్స్ అయి రాజీనామాలు చేసినవారంతా తిరిగి విధుల్లో చేరతామంటూ టీడీపీ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలిస్తున్నారు. వైసీపీ నేతలు బలవంతంగా తమతో రాజీనామాలు చేయించారని తమని కొనసాగించాలని కోరుతున్నారు. జూన్‌లో రాజీనామాలు చేసిన వారికి మినహా మిగతా వారికి గౌరవ వేతనాలు వచ్చాయి.

ఎన్నికల సమయంలోనే వాలంటీర్లను కొనసాగిస్తామని రూ.10 వేల వేతనం చెల్లిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో వాలంటీర్ల వ్యవస్థను ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశం పైన ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. వాలంటీర్లకు కనీస విద్యార్హతను నిర్ణయించి.. ఉన్న క్లష్టర్లను కుదించి వాలంటీర్లను విధుల్లో ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి అనగాని

భూముల రీసర్వేలో పేదలకు అన్యాయం

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

▲ 2లో

మంత్రి స్వామిని కలిసిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర సాంఘిక, సంక్షేమ, వికలాంగులు, వద్దుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని కలెక్టర్ దినేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం సాయంత్రం టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి నివాసంలో మంత్రి స్వామిని కలెక్టర్ కలిసి ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఇద్దరూ చర్చించుకున్నారు.

మంత్రి స్వామికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని..

- సముద్రంలో బోటు బోల్తా
- బిక్కుబిక్కుమంటూ 6 గంటలు సాగరంలోనే..
- ఎట్టకేలకు తిరిగి వచ్చిన నలుగురు మత్స్యకారులు

ప్రజాశక్తి-వేటపాలెం

సముద్రంలో బోటు బోల్తా పడటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మత్స్యకారులు ఒడ్డుకు చేరారు. ఈ ఘటన వేటపాలెం మండలం, చల్లారెడ్డిపాలెం పంచాయతీ, పొట్టిసుబ్బయ్యపాలెం సముద్ర తీరానికి 27 కిలోమీటర్ల దూరంలో చోటుచేసుకుంది.

బాధితుల కథనం ప్రకారం... పొట్టి సుబ్బయ్యపాలెం గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు కొండూరి రాములు, చిట్టిబాబు, గోవిందు, కటారివారిపాలెం గ్రామానికి చెందిన కూలీ కటారి శ్రీను సోమవారం సాయంత్రం చేపల వేటకు 52 అడుగుల పెద్ద బోటులో వెళ్లారు సముద్రంలో మూడు గంటలసేపు ప్రయాణించాక విపరీతమైన గాలులకు ఒక్కసారిగా బోటు బోల్తా పడింది. మత్స్యకారులు తేరుకునే లోపలే వల, ఇంజన్లు, సిలిండర్, ఇన్వర్టర్, బ్యాటరీ లైట్స్, బోటు గల్లంతయ్యాయి నీటిలో తేలే 30 కిలోల వల మూటలు, పాతిక లీటర్ల ప్లాస్టిక్ టిన్నులు, ఐస్ బాక్సులు సహాయంతో సముద్రంలోనే ఐదు, ఆరు గంటలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని గడిపారు. అప్పుడే అటుగా కనపర్తి గ్రామానికి చెందిన మేకల బాబు అనే మత్స్యకారుని బోటు వెళుతుండటం గమనించి బాధితులు పెద్దగా కేకలు వేశారు. గమనించిన మేకల బాబు వారి వద్దకు వెళ్లి బోటులో ఎక్కించుకున్నారు. తెల్లవారుజామున 5 గంటలకు బతుకు జీవుడా అంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఒడ్డుకు చేరుకున్న మత్స్యకారులను గ్రామస్తులు పరామర్శించారు. ఈ ప్రమాదంలో దాదాపు ఆరు లక్షల రూపాయలు నష్టం వాటిలినట్లు మత్స్యకారులు తెలిపారు.

క్షేమంగా బయటపడ్డ మత్స్యకారులు

మా సంగతేంటి.?

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కానీ వైసీపీ ప్రభుత్వంలో రాజీనామాలు చేసిన వాలంటీర్లను తిరిగి తీసుకుంటారా.? అనే విషయమై స్పష్టత లేదు. సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ నిర్వహణ బాధ్యతలను చేపట్టిన మంత్రి డోలా బాల వీరాజంనేయ స్వామి ఇటీవల మాట్లాడుతూ ప్రస్తుతం వాలంటీర్లను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వాలంటీర్ల ద్వారానే ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. రాజీనామా చేసిన వారి విషయంలో నిర్ణయం ఏంటనేది స్పష్టత రావాల్సి ఉంది. కాగా తమతో రాజీనామా చేయించిన వైసిపి నేతల చుట్టూ కొందరు వాలంటీర్లు తిరుగుతున్నారు. తమకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు. తమను తిరిగి వాలంటీర్లుగా తీసుకోకపోతే వైసిపి వారే తమకు గౌరవ వేతనం ఇవ్వాలని కోరుతున్నారు.

స్ఫూర్తిదాయక నేత 'మోటూరు'

(మొదటిపేజీ తరువాయి)

నడిచేలా చేశార న్నారు. ఆయన తన జీవితకాలంలో పొందిన పదవులతో పేదలకు సేవ చేసేందుకే వినియోగించారన్నారు. ఆయన అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సభకు బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్వీ బ్రహ్మం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉదయిని, నాయకులు పి.హనుమంతరావు, జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, కాలం సుబ్బారావు, ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి తారకరామారావు, ఎ.బ్రహ్మయ్య, ఎం.వివేకానంద, సిబ్బంది పాల్గొన్నారు.

మోటారు వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న అధికారి రంగారావు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-బాపట్ల: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షిత ప్రయాణంతో గమ్యం చేరాలని బాపట్ల మోటారు తనిఖీ అధికారి డివిబి రంగారావు వాహనదారులకు సూచించారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ సురేష్ సూచనల మేరకు మంగళవారం బాపట్ల పట్టణంలో రహదారి భద్రతపై మోటారు వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా మోటార్ సైకిల్ నడిపే వారికి రహదారి భద్రత నియమ నిబంధనలు, ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను సమగ్రంగా వివరించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను, హెల్మెట్ ధరించకుండా మోటారు వాహనాలను నడిపేవారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మోటారు వాహన తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.

రాచూరు పంచాయతీకి చెత్త వాహనం అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని రాచూరు గ్రామానికి చెందిన జమీందారు, మాజీ సర్పంచ్ రాచూరు బాబు (ఎంఎస్‌విఎం రావు) గ్రామ పంచాయతీకి అవసరమైన చెత్త తరలింపు రిక్షాను అందజేశారు. గ్రామంలో పేరుకుపోతున్న చెత్తా చెదారాన్ని బయటకు తరలించేందుకు పంచాయతీకి ఇప్పటి వరకు తానే స్వచ్ఛందంగా చెత్త తరలింపు రిక్షాను అందజేసినట్లు బాబు తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో పంచాయతీకి ఎలాంటి నిధులు లేకుండా ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేసిందని, నూతన ప్రభుత్వ పాలనలోనైనా గ్రామ సుపరిపాలన అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ఇకనుంచి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని, దీనికిగాను తన వంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. ఈ చెత్త సేకరణ రిక్షా అని పంచాయతీ కార్యదర్శి సురేష్‌కు ఆయన అప్పగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు ఉన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

చీరాల మండలం తోటవారి పాలెం గ్రామ నివాసి (ప్రస్తుతం హైదరాబాదు నివాసి)లక్కింశెట్టి శివరామ ప్రసాద్ తండ్రి చిరంజీవులు అను నేను మా స్థలమునకు సంబంధించి ఒరిజినల్ లింకు దస్తావేజు 1549/1980 మరియు మాఆస్తికి సంబంధించిన మరో ఒరిజినల్ దస్తావేజు 954/2005 నెంబర్లు గల ఒరిజినల్ దస్తావేజులను చీరాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో ది 03.06.2024 నాడు పోయినవి. ఎంత వెతికినను కనిపించలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల క్రింది మా చిరునామాకు తెలియపరచవలసినదిగా ప్రార్థించ చున్నాను.

ఇట్లు
లక్కింశెట్టి శివరామ ప్రసాద్
తండ్రి చిరంజీవులు
తోటవారిపాలెం గ్రామం,
చీరాల మండలం, బాపట్ల జిల్లా
సెల్ నంబర్ : 8247836909

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 472/2022

కరేటి వెంకట రమణారెడ్డి చనిపోతే వారసులు
1) కరేటి లింగమ్మ
2)బొజ్జా సుజాత
3)చేగిరెడ్డి భారతి ....వాదులు
యెదరి
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు...ప్రతివాది
To
ప్రతివాది చిరునామా
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, బెస్తవారిపేట గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 20-06-2024 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ : 20-06-2024 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 20-06-2024

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశంజిల్లా.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 9/2022

మోదాల సాయిరాం ...... వాది
వర్సెస్
మంచికంటి శ్రీనివాసరావు ...... ప్రతివాది
టు,
మంచికంటి శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బరాయుడు హిందూ, వ్యాపారం, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల కేసు వాది ప్రతివాదిపై పై కోర్టులో దావా వేసియున్నాడు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా వచ్చిన నోటీసులను తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 25-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. 10/2021

గర్రె సుబ్బారావు .... పిటీషనర్
వర్సెస్
గర్రె సత్యనారాయణ మరియు ఇతరులు..రెస్పాడెంట్లు
టు,
గజ్జలకొండ వెంకటేశ్వర్లు అలియాస్ బుజ్జి **(ఆర్-3)** తండ్రి: లక్ష్మయ్య, హిందూ, వ్యాపారం, వయసు: 36 సం॥, ఆర్‌టిసి బస్టాండు దగ్గర, కొమరోలు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున, సదరు శ్రీ కోర్టు వారు మీకు పై నెంబరు ఐ.పిలో నోటీసు జారీ చేయు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నందున, పై నెంబరు ఐ.పిలో నీకు ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 04-07-2024న ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

జనరల్ నోటీసు
మహారాజ శ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP No.59/2023

నల్లూరి మురళి మోహన్ ....వాది
వర్సెస్
ఇస్కాల సునీత మరియు ఇంకొకరు..ప్రతివాదులు
To.
(2వ ప్రతివాది)
ఇస్కాల సాయి భార్గవ్,తండ్రి. లేట్ వేణు గోపాల్, అడ్రసు, ప్లాట్ నెంబర్.101, సాయినిధి అపార్ట్ మెంట్, సాయిబాబా టెంపుల్, సంతపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నంబరు ఇంటర్ లోకేటరీ అప్లికేషన్‌లో మీ నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది : 03-07-2024 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గానీ హాజరై మీయొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన ఇంటర్ లోకేటరిఅప్లికేషన్ మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఒంగోలు
తేది : 17-06-2024 ఇట్లు
పంగులూరి గోవిందయ్య
Reg. No.943/1987
అడ్వకేట్, ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 468/22
ఇన్
ఐ.ఎ. 56/22
ఇన్
ఓ.ఎస్. 9/2022

మోదాల సాయిరాం .... వాది
వర్సెస్
మంచికంటి శ్రీనివాసరావు .... ప్రతివాది
టు,
మంచికంటి శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బరాయుడు హిందూ, వ్యాపారం, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల కేసు పిటీషనర్/వాది రెస్పాండెంట్/ప్రతివాదిపై పై కోర్టులో దావాలో మధ్యంతర పిటీషన్‌లో 2 మరియు 3వ వారలను పార్టీలను చేర్చుటకు వేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపర్ ప్రకనట ద్వారా నోటీసులు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 25-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.56/22
ఇన్
ఓ.ఎస్. 9/2022

మోదాల సాయిరాం .... వాది
వర్సెస్
మంచికంటి శ్రీనివాసరావ ..... ప్రతివాది
టు,
మంచికంటి శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బరాయుడు హిందూ, వ్యాపారం, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల కేసు పిటీషనర్/వాది రెస్పాండెంట్/ప్రతివాదిపై పై కోర్టులో దావాలో మధ్యంతర పిటీషన్ వేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపర్ ప్రకనట ద్వారా నోటీసులు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 25-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.392/22
ఇన్
ఓ.ఎస్. 9/2022

మోదాల సాయిరాం ..... వాది
వర్సెస్
మంచికంటి శ్రీనివాసరావు ..... ప్రతివాది
టు,
మంచికంటి శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బరాయుడు హిందూ, వ్యాపారం, బేస్తవారిపేట గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల కేసు పిటీషనర్/వాది రెస్పాండెంట్/ప్రతివాదిపై పై కోర్టులో దావాలో పిటీషన్‌లో 2 మరియు 3 అను వారలను పార్టీలను చేర్చుటకు వేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు నీకు పేపర్ ప్రకనట ద్వారా నోటీసులు జారీ అయ్యేలాగున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున నీవు 25-06-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ లేక ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకున్న ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం

గ్రామ పంచాయతీ కార్యాలయం

మల్లవరప్పాడు - టంగుటూరు మండలం,ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం:01/2024 **టెండర్ ప్రకటన** తేది : **18-06-2024**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ నందు 2024 - 2025 సంవత్సరమునకు తేది. 01-07-2024 నుండి 30-06-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది. 28-06-2024 ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలు కు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	ఆర్వోప్లాంట్ ఆపరేటర్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
2.	స్వీపర్లు	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100
3.	ఎలక్ట్రీషియన్	01-07-2024 నుండి 30-06-2025 వరకు	1	రూ 100

షరతులు : 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2024 నుండి 30-06-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.
2.గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.
3.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారం గ్రామ పంచాయతీ వారికి కలదు.

సం/- ఎస్.కె.జరీనా, పంచాయతీ కార్యదర్శి
మల్లవరప్పాడు గ్రామ పంచాయతీ,
టంగుటూరు మండలం, ప్రకాశంజిల్లా

పాఠశాలల్లో ఎంఇఓ తనిఖీ

ప్రజాశక్తి-దర్శి

ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు, సదు పాయాలు తప్పనిసరి అని తాళ్లూరు ఎంఇఓ -1 గురిజాల సుబ్బయ్య తెలిపారు. తాళ్లూరు మండలం తూర్పు గంగవరం మరియు బొద్దికూరపాడు గ్రామాల్లోని ప్రైవేటు పాఠశాలలను ఎంఇఓ జి.సుబ్బయ్య, తూర్పుగంగవరం మరియు నాగంబొట్ల పాలెం ప్రధానో పాధ్యాయులు సిహెచ్. అరుణకుమారి, పోకూరి అంజలి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. వసతులను గురించి ఆరా తీశారు. ఎంత మంది విద్యార్థుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారనే విషయాలను పరిశీ లించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు. అదేవిధంగా తాళ్లూరు లోని పాఠశాలలకు ఎంఇఓ-2 సుధాకర్ పరిశీలించారు.

పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంఇఓ సుబ్బయ్య

పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి చెందాడు. ఘటన మార్టూరు సమీపంలోని జొన్నతాళి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. జొన్నతాళి గ్రామానికి చెందిన గోవాడ శ్రీనివాసరావు (50) గొర్రెలు మేపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోని పొలాల్లో గొర్రెలు మేపుతున్న తన కుమారుడికి భోజనం ఇచ్చేందుకు పొలం వెళ్లాడు. అదే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. దీంతో ఓ చెట్టు వద్ద నిలబ డ్డాడు. అదే సమయంలో శ్రీనివాసరావుపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న తహశీల్దారు సంధ్యశ్రీ జరిగిన ఘటన పై జిలా కలెక్టర్ కు నివేదిక అందజేశారు.

శ్రీనివాసరావు (ఫైల్)

భట్టిప్రోలు : భట్టిప్రోలులో మంగళవారం మధ్యాహ్నం వరకూ ఎండ వేడిమితో ప్రజలు అల్లాడారు. అనంతరం వాతావరణంలో మార్పులు వచ్చి ఆకాశంలో మెరుపులు, ఉరుములు సంభవించాయి. కొన్ని చోట్ల పిడుగులు పడ్డాయి. రహదారులపై ప్రయాణించే వారు సైతం పిడుగు శబ్దాలకు భయపడి వాహనాలు నిలిపివేసి సమీపంలో ఉన్న గహాలు పరుగులు తీశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎత్తుగా ఉన్న కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో కొబ్బరి చెట్టు కొంత మేర కాలిపోయింది. సుమారు పది నిమిషాలకు పైగా చెలరేగిన ఈ మంటలను కొందరు యువకులు ఫోటోలు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది.

ట్రాక్టర్‌ను ఢీకొన్న బైకు యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-పంగులూరు

ట్రాక్టర్‌ను వెనుక నుంచి బైకు ఢీకొన్న ఘటనలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని రేణింగవరం సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రేణింగవరం తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం... కొండమూరు గ్రామానికి చెందిన షేక్ దరియా వలి (24) గర్భిణి అయిన తన భార్యను చిలకలూరిపేటలోని పుట్టింటిలో దించి బైకు వస్తున్నాడు. ఈ క్రమంలో ఘటనా స్థలం వద్ద వచ్చే సరికి సిమెంట్ రాళ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొన్నాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి కొమరోలు

మండల పరిధిలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన పల్లాల జెన్నిఫర్ గత కాలంగా లివర్ సిర్రోసిస్ వ్యాధితో బాధ పడుతోంది. హైదరాబాదు ఎషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యులు పరీక్షలు నిర్వహించి కాలేయ మార్పిడి చేయాలని చెప్పారు. కాలేయ మార్పిడికి సుమారు రూ. 25 నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని స్పష్టం చేశారు. అంత ఆర్థిక స్థోమత లేని బాలిక తల్లిదండ్రులు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి మండల అధ్యక్షుడు బోనేని వేంకటేశ్వర్లు యాదవ్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యం తరపున రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వాద్రి వెంకటేశ్వర్లు, బొమ్మని శ్రీను, మేకల నరసింహ, కొండమ్మ, జీవనమ్మ, వెంకటమ్మ, బాల వెంకటరెడ్డి, రత్నబాబు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దాత బోనేని వెంకటేశ్వర్లు

యువకుడిని కాపాడిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల

సముద్రంలో మునిగిపోతున్న ఓ యువకుడిని గజ ఈతగాళ్లు కాపాడారు. ఈ ఘటన బాపట్ల మండలం సూర్యలంక బీచ్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. సందీప్ అనే యువకుడు స్నేహితులతో కలిసి హైదరాబాదు నుంచి వచ్చాడు. బీచ్‌లో సాన్నం చేస్తుండగా సందీప్ నీటిలో మునిగిపోయాడు. ఈ విషయాన్ని గమనించిన మెరైన్ హోంగార్డు శ్రీనివాసరావు, ఈతగాళ్లు సురేష్, బాల కోటేశ్వరరావు, రామకష్ణ నీటి మునిగిన సందీప్‌ను కాపాడి ఒడ్డుకు చేర్చారు. అనంతరం ఏరియా వైద్యశాలకు తరలించారు.

వైసిపి కార్యకర్తలపై దాడులకు ఖండన

- ప్రజా సమస్యలపై పోరాటం

- వైసిపి గిద్దలూరు నియోజక ఇన్‌ఛార్జి కుందూరు నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

వైసిపి కార్యకర్తలపై టిడిపి నేతలు చేస్తున్న దాడులను తాను ఖండిస్తున్నట్లు వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. పట్టణంలోని తన నివాస గృహంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో గెలిచినందుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. తాము ఓడినా, గెలిచినా ఎల్లప్పుడూ ప్రజల పక్షన నిలబడి ప్రజాపోరాటం చేస్తామన్నారు. ప్రజలు, వైసిపి కార్యకర్తలను కాపాడు కోవడానికి ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని తెలిపారు. ప్రజాక్షేత్ర లో గెలుపోటములు సహజమన్నారు. గెలిచామని దాడులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, బాదం గోపాల్, మానం బాలిరెడ్డి, బత్తెం ఓబుళరావు, కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుందూరు నాగార్జున రెడ్డి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-దర్శి

గుండ్లపల్లి 132/33కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా తాళ్లూరు మండలంలోని తాళ్లూరు, శివరాంపురం, మాధవరం సబ్ స్టేషన్ పరిధిలో 3పేజ్ విద్యుత్ సరఫరాను బుధవారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎఇ ఎస్.వీరబ్రహ్మం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించిన తమకు సహకరించాలని ఎఇ వీరబ్రహ్మం కోరారు.

CHANGE OF NAME

I, **KANKANALA SRINWASULU** (Old Name), S/o. VENKAIAH, Resident of D.No.7/335/B/ G2, Sri Sai Enclave, Sivaji Nagar,1st line, Mangamoor Road, Ongole-523002, A.P I have changed my name as **KANKANALA SRINIVASULU (New Name), S/o. VENKAIAH** hereafter my name is known as **KANKANALA SRINIVASULU (New Name), S/o. VENKAIAH**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. 153/2023

బిట్వీన్

దారా శివమ్మ అలియాస్ చప్పిడి శివమ్మ ... పిటీషన్

వర్సెస్

చప్పిడి శివ ...... రెస్పాండెంట్

రెస్పాండెంట్‌కు నోటీసు

చప్పిడి శివ, తండ్రి: బోడయ్య

వయసు: 34 సం॥, కూలి,

నివాసం: రామక్కపల్లి గ్రామం

తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున పిటీషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేదీ: 04-07-2024న వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వై.విజయ్ వర్ధన్,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం:12/2023

ఇన్

ఓ.ఎస్.నెం:161/2018

బిట్వీన్

కండసాని గురవారెడ్డి అలియాస్ గురువారెడ్డి ..... డి.హెచ్.ఆర్

వర్సెస్

కటకం వెంకట సుధా లలిత కుమారి ...జె.డి.ఆర్

జె.డి.ఆర్. చిరునామా

కటకం వెంకట సుధా లలిత కుమారి

భర్త: లేట్ శ్రీరాములు, వయసు: 39 సం॥

నివాసం: యడవల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర ఇ.పి.ని డి.హెచ్.ఆర్ నీకు చెందిన ఆస్తిని వేలం వేయించి డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా సదరు ఇ.పి. నందు శ్రీ కోర్టు వారు మీకు ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు పంపిననూ తీసుకొనక కాలాయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వార పై ఇ.పి. నందు నోటీసు జారీ నిమిత్తం తేదీ: 04-07-2024న వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్ట నందు మీరు స్వయముగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 04-07-2024

ఇట్లు
మధిరె శ్రీరామిరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440183063.

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS NO : 10/2008

కొనిదెన లక్ష్మీనరసింహారావు (డైడ్) వగైరాలు .... వాదులు

V/s

మోరు హరిచంద్రయ్య (డైడ్) వగైరాలు ...ప్రతివాదులు

To

D42) దుర్గి రమాదేవి భర్త సాంబశివరావు

పాల్వాయి గ్రామం, ప్రస్తుతం సింగరకొండ గ్రామం, అద్దంకి, మండలం, బాపట్ల జిల్లా

దావా నోటీసు

వాదులు దావా షెడ్యూల్ దాఖల ఆస్తులను స్వాధీన పరచమని కోరుచూ నీతో బాటు మరికొంత మంది ప్రతివాదులు పై పై దావా దాఖలు చేయగా నీ నోటీసు నిమిత్తం తేది:23-07-2024 కి వాయిదా వేయబడినది. ఆరోజున నీవు ఉదయం 10.30 ని.లకు పై కోర్టు ఎదుట హాజరై దావా పై నీఅభ్యంత రములు తెలియజేయగలవు. లేనిచో దావా మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

అద్దంకి **ఇట్లు**
తేది:18-06-2024 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
వాదులు తరపు అడ్వకేట్, అద్దంకి

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన చలువాది రమాదేవి, W/o. బదరీ నారాయణ, R/o.చీమకుర్తి టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా అను వారి నుండి ఈ క్రింది సమాచారం పొంది యావన్మందికి తెలియేజేయునది ఏమనగా నా క్లయింట్ తేది.13-06-2024న మా క్లయింటు ఆఫీసు నందు పని చేస్తున్న బరూరి సుమంత్ అను వ్యక్తి ద్వారా మా క్లయింటు పేరు అనగా చలువాది రమాదేవి పేరు మీద గల రిజిష్టర్డు సెటిల్మెంట్ డాక్యుమెంటు తేది.03-11-1981(26-09-1981), డాక్యుమెంట్ నెం.4764/1981 పొంది సదరు రిజిష్టర్డ్ సెటిల్మెంట్ లింకు డాక్యుమెంట్ మా క్లయింటు నాన్నగారైన కావలి వెంకటేశ్వర్లు గారి పేరుపై ఉన్న డాక్యుమెంట్ నెం. 628/1966, తేది.14-04-1966 మరియు చలువాది రమాదేవి గారి పేరు మీద గల పేర్నమిట్ట గ్రామమునకు చెందిన సర్వే నెం.421లో విస్తీర్ణం య.0.34 సెంట్లు తాలుకు దస్తావేజు నెం.489/1989, తేది.15-07-1989గా గల ఒరిజినల్ డాక్యుమెంట్లు మొత్తమును ఒక బ్యాగ్ నందు పెట్టి పైన తెలుపబడిన బరూరి సుమంత్ ద్వారా ఒంగోలుకు పంపినది. అతను తిరిగి వచ్చేటప్పుడు చీమకుర్తి బస్టాండ్లో ఆ బ్యాగ్ పోగొట్టుకొనడమైనది, ఎంత వెతికిననూ బ్యాగ్ దొరకలేదు అని మా క్లయింటుకు చెప్పినాడు తదుపరి మా క్లయింటు ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా. సదరు పైన చెప్పబడిన ఒరిజనల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటు మొబైల్ నెంబరు (9849266779)కి సంప్రదించి తెలియపరచవలెను లేదా ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయినా ఇవ్వవలసినదిగా కోరడమైనది.

ఇట్లు
తూమాటి విజయసారధి, అడ్వకేట్
ప్రశాంతి నిలయం,
గడియారం వారి వీధి, ఒంగోలు.
సెల్: 9346284800

ఉద్యమ హోరు.. మోటూరు

23వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ మోటూరు హనుమంతరావుకు సిపిఎం శ్రేణుల ఘన నివాళి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతిని మంగళవారం భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రోద్యమ నాయకులు, సిపిఎం అగ్ర నాయకులు, రేపల్లె తొలి శాసనసభ సభ్యులు ఈ ప్రాంతంలో ఉన్న సిపిఎం అగ్ర నాయకుల్లో ఒకరైన మోటూరు హనుమంతరావు స్వగ్రామం వెల్లటూరులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి సిపిఎం నాయకులు ముమ్మనేని నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే సిపిఎం నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు సిపిఎం జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ నివాళులర్పించి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకుల్లో మోటూరు హనుమంతరావు ఒకరు కావటం, అది కూడా వెల్లటూరు గ్రామ నివాసి కావటం ఈ ప్రాంత వాసులకు గర్వకారణమని అన్నారు. విద్యార్థిగా ఈ ప్రాంతంలో జరిగే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ గుంటూరులో ఉన్నత విద్యను అభ్యసిస్తూ విశాఖ ఉక్కు ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి మోటూరు హనుమంతరావు అని కొనియాడారు. ఈ ప్రాంతంలో జరిగిన కూలి పోరాటాలు భూ పోరాటాలలో ఆయన పాల్గొని పేదలకు భూములు దక్కే విధంగా ఉద్యమాల ద్వారా కృషి చేశారన్నారు. అదేవిధంగా సిపిఎం ఏ పిలుపునిచ్చినా దానిని అనుసరిస్తూ శాసనసభ, పార్లమెంటులలో పేద ప్రజల సమస్యల పట్ల గలమెత్తి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేవారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లటానికి ఆయన కుమార్తెలు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ చివరివరకు సిపిఎం పార్టీకి అనుబంధంగా ఉన్నారని కృష్ణమోహన్ తెలిపారు. మోటూరు హనుమంతరావు ఆశయ సాధనకు ఈ ప్రాంత యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల సిపిఎం నాయకులు వి వెంకటరామయ్య, మురుగుడు సత్యనారాయణ, బి ఆగస్టిన్, దీపాల సత్యనారాయణ, సుబ్బారావు, మనోజ్, భాగ్యరాజ్ తదితరులున్నారు.

వెల్లటూరులో మోటూరు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

మోటూరుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

రేపల్లె: సీపీఎం అగ్రనేత, రేపల్లె నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగింది. ముందుగా సీపీఎం నేతలు మోటూరు హనుమంతరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ మోటూరు హనుమంతరావు సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. ప్రజా సమస్యలుపై పూర్తి అవగాహన కలిగి ఉండేవారని అన్నారు. బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని పెద్ద ఎత్తున పోరాటం పోరాటాలు నడిపారని గుర్తు చేశారు. రేపల్లె ప్రాంత ప్రజా సమస్యలపై తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి ఆంధ్ర రాష్ట్ర ప్రజా జీవితంలో తుదిశ్వాస విడిచే వరకు పోరాటాలు నడిపిన వ్యక్తి మోటూరు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వై కిషోర్, కె వి లక్ష్మణరావు, కె ఆశీర్వాదం, జి దానియేలు, వై నవీన్, జి ధర్మరాజు, బి అగస్టిన్, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై హర్షం

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయటం భూ సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ సమావేశపు హాలులో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఈ యాక్టు వలన ప్రజలను భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. పేద ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని అన్నారు. గతంలో చీరాలలో న్యాయవాదులు చేసిన నిరసన కార్యక్రమాలను గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఉన్న చంద్రబాబుకు కూడా రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుపై పెట్టడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే ఉదయ భాస్కర్, మని నాగసేన, టి జె సాయిబాబు, ఆర్ రమేష్ కుమార్, ఎన్ కస్తూరి, ఐ పవన్‌కుమార్, ఎం రవికుమార్, పి బాలసుబ్రమణ్యం, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

కేక్ కటింగ్ చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

హైస్కూల్‌కు బస్సు కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం, అద్దంకి ఆర్టీసీ డిపో అధికారులు 2024- 25 విద్యా సంవత్సరానికి కూడా ఆర్టీసీ బస్సును కేటాయించారు. ఈ బస్సు మంగళవారం ఉదయం పాఠశాలకు చేరింది. గత నాలుగైదు సంవత్సరాలుగా అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి పాఠశాలకు ఒక బస్సును కేటాయించారు. ఈ పాఠశాలకు మండలంలోని సుమారు 6 గ్రామాల నుంచి విద్యార్థులు హాజరవుతారు. ఈ విద్యార్థులను పాఠశాలకు సకాలంలో చేర్చేందుకుగాను ఆర్టీసీ అధికారులు ఈ బస్సును కేటాయించారు. తమ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సును ఈ విద్యా సంవత్సరం కూడా కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, అద్దంకి ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామ్మోహన్‌రావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

హైస్కూలుకు కేటాయించిన బస్సుతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎమ్మెల్యే 'ఏలూరి'కి అభినందనలు తెలుపుతున్న మహిళలు

ఎమ్మెల్యేకు అంగన్‌వాడీల అభినందనలు

ప్రజాశక్తి-యద్దనపూడి

యద్దనపూడి మండలానికి చెందిన వెలుగు విఓఎలు ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో విఓఎ లీలాకుమారి, విజయమ్మ, రాధ, జి విజయలక్ష్మి, జాలమ్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మెప్మా సిబ్బంది

సకాలంలో సేవలు అందించండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చీరాల

ప్రభుత్వ ఉద్యోగులు అందరూ సకాలంలో ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మంగళవారం నియోజవర్గంలోని సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రజలకు మంచి సేవలు అందజేసి వారి మన్నలను పొందాలని అన్నారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ మెప్మా విభాగం సీఎంఎం నర్రా సుబ్రహ్మణ్యం, సిఓఎస్ రావమ్మ, జ్యోతి, సునీత, శేషారత్నం, ఆర్పీలు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు అందించిన దృశ్యం

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-వేటపాలెం

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో దేశాయిపేట పంచాయతీ, ఆమోదగిరిపట్నంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్య ప్రతి మనిషికి ఎంతో అవసరమని అన్నారు. ఇక్కడ నేర్చుకొన్న విద్య, క్రమశిక్షణ అభివృద్ధికి బాట వేస్తుందని అన్నారు. అక్షరాలు రాత పుస్తకాలలో రాస్తే చక్కటి రాత, అవగాహన, జ్ఞాపకశక్తి పెంపొందేందుకు దోహద పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రుల సంఘం తరపున యీ ప్రాంత పాఠశాలల విద్యార్థులకు సుమారు ఎనిమిది వేల పుస్తకాలు పంపిణీ చేయడం విశేషమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో సంఘం ముందుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రావి మస్తాన్‌రెడ్డి, శరత్‌బాబు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌బాబు, ఉపాధ్యాయులు మురళీకృష్ణ, యమున, రాజ్యలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ మారుమూల పాఠశాలను గుర్తించి పుస్తకాలు ఇవ్వడం సంతోషమని అన్నారు.

నేడు బాపట్ల వ్యవసాయ కళాశాల స్నాతకోత్సవం

ప్రజాశక్తి-బాపట్ల

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ వార్షిక స్నాతకోత్సవం ఈ నెల 19న బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆర్ శారద జయలక్ష్మి దేవి తెలిపారు. మంగళవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ షేక్ అబ్దుల్ నజీర్ హాజరవుతారని తెలిపారు. ముఖ్య అతిథిగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆమె తెలిపారు. విద్యార్థులకు పట్టాల పంపిణీ, ఆర్థిక పురస్కారాలు అందిస్తారని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం విశిష్టతను సంక్షిప్తంగా వివరించారు. ప్రకృతి విపత్తుల సమయాల్లో అన్నదాతకు వెన్నుదన్నుగా నిలవడంతో పాటు మేలు రకాల విత్తనాలు, అధిక దిగుబడులను ఇచ్చే వ్యవసాయ వంగడాలను రైతులకు అందించడంలో విశ్వవిద్యాలయం విశేష కృషి చేస్తోందని అన్నారు. సుమారు 500కు పైబడిన మేలైన వ్యవసాయ వంగడాలను అందించిందని తెలిపారు. 1964లో ప్రారంభించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి 35,245 అండర్ గ్రాడ్యుయేట్లు, 11,446 పోస్ట్ గ్రాడ్యుయేట్లు (పీహెచ్ డితో సహా) మొత్తంగా 46 వేల 691 మంది వ్యవసాయ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. బాపట్లలో జరిగే 56వ స్నాతకోత్సవంలో విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఆరు వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు అందజేస్తారని ఆమె తెలిపారు. అదే విధంగా 56వ వార్షికోత్సవంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలో 17 బంగారు పతకాలు, అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలో 4 బంగారు పతకాలతోపాటు బోధన, పరిశోధన, విస్తరణలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 10 అవార్డులను అందజేస్తారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి రామచంద్రరావు, పిజి స్టడీస్ డీన్ ఏవి రమణ, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ మణి, కమ్యూనిటీ సైన్స్ డీన్ శ్రీలక్ష్మి, బాపట్ల వ్యవసాయ కళాశాల ఏడి వి శ్రీనివాసరావు, కళాశాల ఆచార్యులు రమాదేవి, పి అనిల్ కుమార్, విశ్వవిద్యాలయం అధిపతులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి.. ఆచార్యులు

నడికుడి - శ్రీకాళహస్తి

రైల్వేలైన్ పనులు వేగవంతం : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు వేగంగా సాగుతున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కలగట్ల రోడ్డు వద్ద నిర్మాణంలో ఉన్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల్లో పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి ప్రాంత ప్రజల కల అయిన నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు బిజెపి సీనియర్ నాయకులు వెంకయ్య నాయుడు చొరవతో వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రైల్వే లైన్, ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణ పనులు మొదటి దశలో ఉన్నందున కనిగిరి ప్రాంతంలో ప్రజల అవసరాల దృష్టి కొద్దిపాటి మార్పులు చేర్పులు చేసుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించినట్లు తెలిపారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే కనిగిరి ప్రాంతం ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ఫలితంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి

రైల్వేలైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కనిగిరి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబల వెంకటేశ్వర్లు, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్, షేక్ బారా ఇమామ్, ఎల్‌విఆర్, బాలు ఓబుల్ రెడ్డి, సైకం మాలకొండ రెడ్డి, కొండ కష్టారెడ్డి, బ్రహ్మం గౌడ్, నారపరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అందరి కృషితోనే ఘన విజయం : మంత్రి

ప్రజాశక్తి-కొండపి

నాయకులు, కార్యకర్తల కృషి వల్లే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి ఘన విజయం సాధించినట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా మర్రిపూడి మండలంలోని రామాయపాలెం గ్రామంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని రాష్ట్రాన్ని, జిల్లాను, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని చెప్పారు. ఇప్పటికే ఈ దిశగా ఐదు ప్రాధాన్య అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతకం చేసినట్లు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ

ప్రభపై మాట్లాడుతున్న మంత్రి స్వామి

అందరి కృషి వల్లే టిడిపి 164 సీట్లు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్యను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండల టిడిపి అధ్యక్షుడు నరస్సారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెడింగ్ పనులు పూర్తి చేస్తాం : మంత్రి

గతంలో టిడిపి హయాంలో చేపట్టిన పూర్తి గాక పెడింగ్‌లో ఉన్న అన్ని పనులు వెంటనే పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. మండల పరిధిలోని గుర్రపడియ గ్రామంలో టిడిపి నాయకులు మంగళవారం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ఉపసర్పంచి మారెడ్డి సుబ్బారెడ్డి, మారెడ్డి అబ్బిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షం కోసం రైతుల ఎదురుచూపు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గత రెండు మూడు రోజులు మబ్బులు ఊరిస్తున్నాయి. రోజూ ఆకాశంలో మేఘాలు కమ్మి వర్షం పడేలా కనిపిస్తున్నాయి. చివరకూ ఉరుములతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. దీంతో రైతులు వర్షం కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. సాధారణంగా మెట్ట భూముల్లో ఎక్కువ శాతం వర్షాధారంతో ఒక్క పంటను సాగు చేసే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది మేలోనే తొలకరించి పొలాలు పదునెక్కాయి. ఫలితంగా రెండో పంట సాగు చేసేకొనేందుకు వాతావరణం అనుకూలంగా మారింది. ఈ క్రమంలో రైతులు నువ్వులు ,పశుగ్రాసం సాగు చేశారు. విత్తనాలు విత్తిన తరువాత వినుకు జాడ లేక పోవడం పంటలు వాడు మొఖం పడుతున్నాయి. రెండవ పంట ద్వారా ఎంతో కొంత ఆదాయం వస్తుందని ఆశించారు. పశు గ్రాసం కొరత తీరి పశువులకు మేత లభిస్తుందని ఆశించారు. వినుకు జాడ లేక పోవడంతో పశుగ్రాసం కూడా వాడు మొఖం

నీరులేక వాడు మోహం పట్టిన పైరు

పడుతుంది. కాలువలు కుంటల్లో నీరులేక మూగజీవాలు తాగునీటికీ అలమట స్తున్నాయి. మండలంలో నువ్వులు 5వేల ఎకరాలకు పైగా సాగు చేశారు. ఎకరానికి రూ.3వేల చొప్పున పెట్టుబడి పెట్టారు. ఈ నేపథ్యంలో వర్షం పడితే ఉపయోగకరంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఒక్క వారం రోజుల లోపల వర్షం పడితే నువ్వులు బాగా దిగుబడి వచ్చి ఆదాయం వస్తుందని భావిస్తున్నారు. కుంటల్లోకి నీరువచ్చి మూగ జీవాలకు తాగునీటి కష్టాలు తీరుతాయని చెబుతున్నారు. వర్షం పడక కష్టాలు తప్పవని తెలిపారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర

ప్రజాశక్తి -కనిగిరి

ఈ నెల 29న నిర్వహి స్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వి నియోగం చేసుకోవాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భరత్ చంద్ర

చేస్తున్నదని, అందులో భాగంగానే లోక్ అదాలత్‌లు నిర్వహించి కేసులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించ 'కోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

మంత్రి స్వామికి సన్మానం

ప్రజాశక్తి- టంగుటూరు

మండల పరిధిలోని ఎం. నిడమనూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని నాయుడు పాలెం లో వారి నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం ఎం. నిడమనూరు గ్రామంలోని డ్రైనేజీ సమస్యల గురించి మంత్రి స్వామి కి వివరించారు. మురుగునీరు ముందుకు వెళ్లేందుకు మార్గం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల అధ్యక్షుడు కాకుమాని శ్రీనివాస్, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు, టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి -వెలిగండ్ల

మండల పరిధిలోని గోకులం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి రూ.1.40 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈనెల 15న మండల సర్వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రవికుమార్ గోకులం ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నారని, మధ్యాహ్న భోజన సమయంలో ఇంటి నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. పాఠశాలలో బోరు, మోటారు, ట్యాంక్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్పందించిన అధికారులు బోరు, మోటారు, ట్యాంకు కోసం రూ.1.40 లక్షలు మంజూరు చేశారు. అడిగిన వెంటనే పాఠశాలలో మంచినీటి వసతి కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పి. ఎలీసమ్మ, ఉపాధ్యాయుడు రవికుమార్, అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ సంధ్యారాణి

కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం

ప్రజాశక్తి-దర్శి

కిసాన్ సమ్మాన్ నిధితో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని కెవికె ఇన్‌ఛార్జి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సంధ్యారాణి తెలిపారు. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి కింద నరేంద్ర మోదీ విడుదల చేసిన నగదును గురించి డాక్టర్ సంధ్యారాణి రైతులకు వివరించారు. తొలుత శాస్త్రవేత్తలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలలో నూతనంగా వచ్చే మార్పులను, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల గురించి డాక్టర్ సంధ్యారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ శివలీలకృష్ణ పాల్గొన్నారు.

సుందర్‌నగర్‌లో పాఠశాల ఏర్పాటు

- మంత్రి చొరవే కారణం
- గురుకుల పాఠశాలలో తిరిగి సైన్సు గ్రూపులు ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

గత ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల విలీనంతో కొన్ని పాఠశాలలు మూత పడ్డాయి. అందులో భాగంగా శింగరాయకొండలోని సుందర్‌నగర్ పాఠశాల కూడా మూతపడింది. విద్యార్థులకు చదువుకు దూరమయ్యారు. విద్యకు దూరమైన గిరిజన, దళిత విద్యార్థుల కోసం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి చొరవతో స్థానిక సుందర్ నగర్‌కు పాఠశాల మంజూరైంది. మంత్రి ఆదేశాలతో జిల్లా విద్యాశాఖ అధికారుల చొరవతో ఎంఇఒ శివన్నారాయణ అక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు

సుందర్‌నగర్ పాఠశాలకు వచ్చిన విద్యార్థులు

నియమించారు. పాఠశాలకు 32 మంది పిల్లలు వచ్చే విధంగా కషి చేశారు. ఎన్నికల సమయంలో స్థానికులు ఈ పాఠశాల గురించి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అధికారులతో మాట్లాడి అక్కడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాఠశాల ఏర్పాటు చేయించారు. అదే విధంగా గత ప్రభుత్వం హయాంలోని స్థానిక గురుకుల పాఠశాలలో సైన్సు గ్రూపులు నిలుపుదల చేశారు. సుమారు 80 మంది విద్యార్థినులు సైన్స్‌గ్రూపుల్లో చేరాల్సి ఉంది. సైన్సు గ్రూపుల్లో లేనందున వారంతా విద్యకు దూరమయ్యారు. సాధన సభ్యులుగా ఉన్న డాక్టర్ స్వామి గత ప్రభుత్వ హయాంలో ఈ విషయం గురించి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం శింగరాయకొండ గురుకుల పాఠశాలలో సైన్స్ గ్రూపులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దీంతో దళిత విద్యార్థులకు ఎంపిసి, బైపిసి గ్రూపులు చదివే అవకాశం కలుగుతుంది. రెండు మూడు రోజుల్లో అధికారికంగా కౌన్సిలింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

95 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఇంటర్ మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని ఉప్పుగుండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 95శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఈ కళాశాల ప్రిన్సిపల్ కెపి. రంగనాయకులు తెలిపారు. మొత్తం 39 మంది పరీక్షలకు హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపిసి విభాగంలో 28మంది పరీక్షలకు హాజరు గా 27 మంది, బైపిసిలో ఆరుగురు పరీలకు హజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సిఇసి విభాగంలో ముగ్గురు పరీక్షలకు హజరు కాగా ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. హెచ్ఇసిలో ఇద్దరు పరీక్షలకు హాజరు కాగా ఒక్కరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి- టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 973 పొగాకు బేళ్లను మంగళవారం అమ్మకానికి తీసుకొచ్చారు. అందులో 898 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 75 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ332, అత్యల్ప ధర రూ. 205, సరాసరి ధర రూ. 282.46 పైసలు పలికింది.

కొండపి : కొండపి వేలం కేంద్రానికి మంగళవారం చినవెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు 1,019 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 989 బేళ్ల అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 30 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక రూ.రూ.331 ,అత్యల్ప ధర రూ.205 సరాసరి ధర రూ. 286.80 పైసలు పలికింది.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని లంకోజనపల్లి గ్రామానికి చెందిన రాయవరపు అనూష పుట్టినరోజు సందర్భంగా స్థానిక శిరిడి సాయిబాబా వద్ధాశ్రమంలోని వద్ధులకు మంగళవారం అన్నదానం నిర్వహించారు. అనూష భర్త శోభన్‌బాబు, కుమారుడు అఖిలేష్, కుమార్తె వర్షిత, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడరి ఎరిక్షన్‌బాబు

కార్యకర్తలకు అండగా ఉంటా

టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కార్యకర్తలకు అండగా ఉంటానని టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. నియోజకవర్గాన్ని కలిసి కట్టుగా అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. స్థానిక లహరి ఫంక్షన్ హాల్‌లో టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ఎవరెవరో కొత్తవాళ్ళు కనిపిస్తున్నారని, వాళ్లందరికీ దండం పెట్టి నమస్కరిస్తున్నానని, దయచేసి కష్టపడి పని చేసిన టిడిపి కార్యకర్తలకు అడ్డురావద్దని కోరారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, జనసేన మండల కన్వీనర్ మురళి, టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి, షేక్ మాబు, సుధాకరరెడ్డి, శేషాద్రి, సుబ్బారెడ్డి, చంటి, బాషా, ఇస్మాయిల్, వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందులకు సత్కారం

ప్రజాశక్తి-పొదిలి

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిని పొదిలికి చెందిన ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మంగళవారం మర్యాద పూర్వకం కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల అనంతరం భాస్కర్ తమ కుటుంబసభ్యులతో కలిసి ఛార్‌ధామ్ యాత్రకు వెళ్లాడు. సోమవారం రాత్రి పొదిలికి చేరుకున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే కందులను మార్కాపురంలోని ఆయన నివాసంలో కలిసి శు భాకాంక్షలు తెలిపారు. భారీ పూలదండ వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో గునుపూడి మధుసూదన్‌రావు, టిడిపి నాయకులురాలు సోమిశెట్టి శ్రీదేవి, భూమా రాంబాబు, సామి రాజా, కారంశెట్టి కిషోర్, సోమిశెట్టి చిరంజీవి, గునుపూడి

ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న గునుపూడి భాస్కర్

కృష్ణయ్య, అప్పల సత్యం స్వామి , సూరి, చెంచు, మట్టా రాజా, దివ్వెల మురళి, పైడిమర్రి కృష్ణ, ఓగ్గు వెంకట రామయ్య, షాహిద్, వరికుంట వెంకటేశ్వర్లు, అలవల శ్రీను, జ్యోతి మల్లికార్జున, ఇమామ్, జిలాని బాషా, కండె బాబు, కిషోర్, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

వర్షంతో జీవంపోసుకున్న పత్తి పంట

వర్షంతో పత్తి పంటకు జీవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఇటీవల అడపాదడపా కురుస్తున్న వర్షాలు పత్తి పంటకు జీవం పోశాయి. యర్రగొండపాలెం వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, పెద్దదోర్నాల మండలాల పరిధిలో వేసవి ముందస్తు అదునులో భాగంగా ఈ ఏడాది 1500 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. బోర్లలో అరకొరగా వస్తున్న నీటిపై ఆధారపడి పంటను సాగు చేశారు. పంటను కాపాడుకునేందుకు రైతులు చాలా ప్రయత్నాలు చేశారు. పంట ఎడుముఖం పట్టకుండా ఉండేందుకు నీటి సౌకర్యం ఉన్న రైతులు డ్రిప్పులు ఏర్పాటు చేయడంతో పాటు పైపుల సహాయంతో నీటి తడులను అందించారు. ఈ నేపథ్యంలో అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలు పత్తి పంటకు జీవం పోస్తున్నట్లు వారు తెలిపారు.

అన్న క్యాంటీన్ పనులు పూర్తి చేయాలి

టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

అన్న క్యాంటీన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నగరపాలక కమిషనర్ వై.మహేష్‌కు టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సూచించారు. స్థానిక కురిచేడు రోడ్డులో ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం సమీపంలో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గతంలో ఆగిపోయిన అన్న క్యాంటీన్ పనులు పూర్తి చేసి మళ్లీ ఐదు రూపాయలకే భోజనం అందించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో

అధికారులతో మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిలర్ దారం నాగవేణి, సుబ్బారావు, నక్క చంద్రం, దినకర్,కర్ణ, శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు, సందు వెంకటరామయ్య, న్యాయవాది రంగ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్ రెడ్డి

గంగిరెడ్డికి బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని బొట్లపాలెం గ్రామానికి చెందిన పోతకమూరు మాజీ ఎంపిటిసి గంగిరెడ్డిపాలెం కోటిరెడ్డి మృతిచెందారు. ఆయన మతదేహాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ భూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటిరెడ్డి కుమారుడు వైసిపి జిల్లా సేవాదళ్ కార్యదర్శి యల్లమందారెడ్డిని ఓదార్చి సానుభూతిని ప్రకటించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-పొదిలి

అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు అంగన్‌వాడీ ప్రాజెక్టు కొండపి సెక్టార్ సూపర్‌వైజర్ సుచరిత తెలిపారు. మండల పరిధిలోని గార్లపేట అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ విద్యను పూర్తి చేసుకుని 1వ తరగతిలో ప్రవేశించే

సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సుచరిత

విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పి. వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు మధు సురేంద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు వై.ఆదిలక్ష్మి, ఎ.కోటేశ్వరమ్మ, మమత, విరాజేశ్వరి, కె మరియమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలో మార్పులకు ఎమ్మెల్యే శ్రీకారం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పురపాలక సంఘ ప్రక్షాళన ప్రారంభమైంది. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఈ నెల 13న మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన తర్వాత పురపాలక సంఘంలో ఇద్దరు అధికారులు సెలవుపై వెళ్లిపోయారు. మరో ఇద్దరు అధికారులు సందిగ్ధ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాత్రం సేఫ్ జోన్‌లో ఉన్నట్లు చెబుతున్నారు.

పురపాలక సంఘం ప్రక్షాళన దిశగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ, మున్సిపల్ సిబ్బంది అధికారులతో సమీక్ష సమావేశం తర్వాత ఒక్కసారిగా అధికారుల్లో ఆందోళన మొదలైంది. ఉద్యోగుల పేర్లు ప్రస్తావన లేకుండా కొందరు అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. టాటా విషయం పురపాలక పనితీరులో ఎవరు ఏ విధంగా వ్యవహరించారో తన దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ఎమ్మెల్యే నరేంద్రవర్మ వెల్లడించారు. ఈ స్థాయి పరిస్థితి ఉంటే అభివృద్ధి కష్టమని అన్నారు. ఇదే సందర్భంలో కమిషనర్ శ్రీకాంత్ పనితీరును

పురపాలక సంఘ కార్యాలయం ప్రధాన భవనం

ఎమ్మెల్యే ప్రశంసించారు. ఆయన సమర్థత బాగుందని అన్నారు. ఇలాంటి కమిషనర్ ఆధ్వర్యంలో పనిచేసే వాళ్లే ఇక్కడ ఉండొచ్చు. ఇష్టం లేనివాళ్లు వెళ్లిపోవచ్చని అన్నారు. కమిషనర్ శ్రీకాంత్ అంటే ఇష్టం ఉన్నవాళ్లు చేతులు ఎత్తాలని ఎమ్మెల్యే నరేంద్రవర్మ సమీక్ష సమావేశంలో సూచన చేయటం పెద్ద చర్చానీయాంశమైంది. కమిషనర్ మీద ఎవరికి సానుకూలత, ఎవరికి వ్యతిరేకత ఉందో తెలియదు కానీ మొత్తంగా అందరూ చేతులు ఎత్తేశారు. దీంతో మూడు నెలల క్రితమే బాపట్ల వచ్చిన మున్సిపల్ కమిషనర్‌కు తొలి సమావేశంలోనే ఎమ్మెల్యే నరేంద్రవర్మ కితాబు ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ఎలా జరిగిందో ఇప్పుడు అవసరం లేదు. ఈ ప్రభుత్వంలో బాపట్ల పట్టణ అభివృద్ధి అద్భుతంగా జరగాలన్నది తమ ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే నరేంద్రవర్మ అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా అధికారులను మార్పు చేయటం సహజంగా జరిగే తీరే. ఆరోపణలు ఉన్న అధికారులను సమన్వయం చేసి సరిదిద్దుకోవాల్సిన సమయం ఇవ్వటం, లేదా తక్షణం వారిని బదిలీ చేయటం జరుగుతుంటుంది. తాజా పరిస్థితి చూస్తుంటే రెండో అంశానికే అధికార పార్టీ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. కొన్ని గంటల్లోనే ఇద్దరు అధికారులు సెలవుపై వెళ్లడం రెండో అంశానికి ఊతమిస్తోంది. సమీక్ష సమావేశం తరువాత ఇద్దరు అధికారులు సెలవుపై వెళ్లిపోయారు. మరికొందరు అధికారులు ఊగిసలాడుతున్నారు. ఎమ్మెల్యే సమీక్ష సమావేశం తర్వాత ఇప్పుడు పురపాలక సంఘంలోని అనేకమంది అధికారుల్లో ఆందోళన బయలుదేరింది. ఎట్టకేలకు బాపట్ల పురపాలక సంఘ ప్రక్షాళన ఒక్కసారిగా కదలిక వచ్చింది.

జిల్లా స్థాయి క్రికెట్ విజేత యువ 11 టీం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మంగమూరులో మే 23 నుంచి జూన్ 17 వరకు జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతిని ఒంగోలుకు చెందిన యువ 11 టీం గెలుచుకుంది. మంగళవారం మంగమూరులో జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల విజేతలకు దాతలైన ప్రభుత్వ టీచర్ కంకణాల క్రాంతి కుమార్ బ్యాంకు ఉద్యోగి కే కిరణ్ కుమార్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గడ్డం రాజేష్, గ్రామ వాస్తవ్యులు ఎస్కె ప్రమోద్ బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు కసుకుర్తి శివ, బి వెంకటేశ్వరరావు, జి నాని, కే మారుతి పర్యవేక్షించారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతిని ఒంగోలుకు చెందిన యువ11 టీం గెలుచుకోగా ద్వితీయ బహుమతి ని మంగమూరు టీం, తృతీయ బహుమతిని ఆర్ పురం టీము, చతుర్థ బహుమతిని మల్ల వరం టీం, ఐదవ బహుమతిని మద్దిపాడు టీం గెల్చుకున్నాయి. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఒంగోలు కు చెందిన వినుకొండ వెంకటేశ్వర్లు, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా దశరథ రామిరెడ్డి, బెస్ట్ బౌలింగ్ కొత్తపట్నం బాలాజీ ఎంపికయ్యారు. విజేతలకు వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, యువనేత దుంపా ఇంద్రసేనారెడ్డిలు ప్రథమ బహుమతి కింద రూ.20,000 అందించారు. ద్వితీయ బహుమతిని మంగమూరుకు చెందిన కంకణాల సురేష్ రూ.15,000 అందించారు. తృతీయ బహుమతిని మంగమూరుకు చెందిన కొల్లిపర శర్మ అందించారు. నాలుగో బహుమతిని ఉద్యోగులు కంకణాల క్రాంతి కుమార్, కాకుమాను కిరణ్ కుమార్‌లు ఐదువేల రూపాయలను అందించారు. ఐదవ బహుమతిని వీఆర్వో కసుకుర్తి హనుమంతరావు రూ.3,000 అందించారు. గ్రామానికి చెందిన బత్తుల రాజశేఖర్‌రెడ్డి షీల్డులను, మంగమూరు వాస్తవ్యులు గడ్డం రాజేష్, ఎస్కె ప్రమోద్ ఉలిచి రాజేష్, పెయ్యల తిరుపతి స్వాములు, కన్సొలేషన్ బహుమతులను అందించారు.

ప్రథమ బహుమతిని అందుకుంటున్న యువ 11 టీం

రైల్వే స్టేషన్లో ప్లాట్ ఫామ్ పై చెలరేగుతున్న మంటలు

చీరాల రైల్వే స్టేషన్లో షార్ట్ సర్క్యూట్

చెలరేగిన మంటలు ● అప్రమత్తమైన అధికారులు

ప్రజాశక్తి-చీరాల: చీరాల రైల్వే స్టేషన్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగిన సంఘటన మంగళవారం స్టేషన్‌లోని నాలుగు, ఐదు ప్లాట్ఫామ్‌పై ఉన్న ప్రయాణికుల షెల్టర్ వద్ద జరిగింది. ప్రయాణికులు అందరూ షెల్టర్‌లో కూర్చున్న సమయంలో ఉన్నట్లుండి ఒక్కసారిగా విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్‌కు గురై మంటలు వ్యాపించాయి. అయితే అదే సమయంలో ఐదో నెంబర్ ప్లాట్ ఫారం మీద గూడూరు విజయవాడ పాసింజర్ ట్రైన్ ఆగి ఉంది. అధిక శబ్దంతో నిప్పురవ్వలు రావటం వలన ప్రయాణికులు అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్టేషన్ అధికారులు స్పందించి వెంటనే మంటలు చెలరేగకుండా తగు చర్యలు తీసుకొని మంటలు అర్పివేశారు. మంటలు అదుపులోకి రావటంతో ప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే రైల్వేస్టేషన్లో లిఫ్టులు కూడా అప్పుడప్పుడూ సరిగా పనిచేయడం లేదని, గతంలో పలుమార్లు లిఫ్టులు మొరాయించాయని పలువురు ప్రయాణికులు అంటున్నారు. రైల్వే అధికారులు ఇలాంటి సాంకేతిక సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

ప్రజాశక్తి-బాపట్ల

బడి ఈడు విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్ నిరంజన్ అన్నారు. మంగళవారం దరివాద కొత్తపాలెం మున్సిపల్ యుపి స్కూల్లో నిర్వహించిన నేను బడికి పోతా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు యామినేని నాగార్జునరావు రచించిన నేను బడికి పోతా అనే పాట ప్రతిని ఎంఈఒ ఆవిష్కరించారు. బడి ఈడు పిల్లలు అందరికీ బడిలో చేర్పించాలంటూ అర్థమయ్యే రీతిలో రచించిన ఈ పాట విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పాటను రాసిన ఉపాధ్యాయుడు నాగవర్ధనరావును ఎంఈఒ అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న అమ్మకు వందనం, స్టూడెంట్స్ కిట్స్, ఎండిఎం, పిఎం పోషణను, నాణ్యమైన విద్యను నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల మోజులోపడి పిల్లల చదువుల కోసం అదనపు వ్యయాన్ని భరించొద్దని అన్నారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు అనిల్, జాన్ వెస్లీ, రవికిరణ్, నాగరాజు, శ్రీదేవి, ఇందిర, లలిత, పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్లలో 'నేను బడికి పోతా' పాటల ప్రతిని ఆవిష్కరిస్తున్న ఎంఈఒ

అద్దంకి: నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా విద్యా సదస్సు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. మండల కమిటీ చైర్మన్, మండల పరిషత్ అధికారి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జులై 11వ తేదీ లోపు మన మండలంలో ఉన్న 205 డ్రాప్స్ అవుట్స్‌ను, బడి చేరవలసిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించి జూలై 12వ తేదీన అన్ని హ్యాబిటేషన్లలో బడి వయసు పిల్లలందరూ బడిలో ఉన్నారనే సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఆర్‌పిలు అందరూ కలిసి బడిలో లేకుండా బాల కార్మికులుగా ఉన్న వారిని కూడా అదనంగా గుర్తించి వారిని కూడా మనం పాఠశాలలో చేర్పించాలని ఆయన అన్నారు. సిడిపిఒ కృష్ణకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇల్లు సందర్శించి వారి పరిధిలోని బడి బయట విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించి ప్రతిరోజు వివరాలు తెలియజేయాలని కోరారు. సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాట్లాడుతూ హాస్టల్ సదుపాయాన్ని కూడా మనం బడి బయట విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయవలసి ఉందన్నారు. ఎంఈఒ-2 సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్స్ కిడ్స్ డిజిటల్ విద్యా అర్హత గల టీచర్లు మొదలగు విషయాలను తల్లిదండ్రులకు తెలిపి బడి బయట విద్యార్థులందరినీ పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి-1 గంగాధరరావు తల్లిదండ్రుల చైర్మన్‌లు, వెల్ఫేర్ అసిస్టెంట్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఆర్‌పిలు పార్ట్ టైం బోధకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీఎన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఒంగోలు ఆర్‌డిఒ సుబ్బారెడ్డి

ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్‌ను ఒంగోలులోని ఆయన నివాసంలో మంగళవారం ఒంగోలు ఆర్‌డిఒ జీవి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే బీఎన్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రిచెట్టుకాలనీలో గల పొలిమేర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు టిడిపి నాయకులు పరిటాల కోటేశ్వరరావు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ గెలవాలని మొక్కుకున్నారు. ఇందులో భాగంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలను కోటేశ్వరరావు, ఎమ్మెల్యే విజయ్ కుమార్ తదితరులు కొట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, కార్పొరేటర్ మలగా రమేష్, టిడిపి నాయకులు యడవల్లి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు తదితరులు ఈ పూజలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని అక్కివారి పాలెం గ్రామంలో ప్రజలు అతిసార వ్యాధికి గురైన దృష్ట్యా వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులు సిహెచ్ రామలక్ష్మి ఏర్పాటు చేసిన వైద్య శిబిరం కొనసాగుతోంది. గత 15 రోజుల క్రితం వెలుగు చూసిన అతిసార వ్యాధి ప్రస్తుతం అదుపులోనే ఉందని రామలక్ష్మి తెలిపారు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా ఈ శిబిరాన్ని కొనసాగించి ఇంటింటి సర్వే ద్వారా వాంతులు, వీరేచనాల కేసులను గుర్తిస్తున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం నిర్వహించిన శిబిరంలో ఎలాంటి కేసులు నమోదు కాలేదని, అయినప్పటికీ శిబిరాన్ని మరికొన్ని రోజులు కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందిని ఆశా వర్కర్లను అందుబాటులో ఉంచి నిత్యం ప్రజల వద్దకు వెళ్లి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని అడిగి తెలుసుకుంటున్నట్లు ఆమె చెప్పారు. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చేంతవరకు ఈ శిబిరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

అక్కివారిపాలెంలో వైద్య శిబిరం పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైతున్నందున నకిలీ విత్తనాలు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మార్టూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఏల్చూరు రైతు భరోసా కేంద్రం-2లో ఖరీఫ్ పంట సాగుకు సమాయత్తం అవగాహన కార్యక్రమంపై విత్తనాల అధీకృత డీలర్లు, మరియు వ్యవసాయ సహాయకులతో ఏవో లావణ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు సంబంధిత రసీదు పొందాలన్నారు. అలాగే విత్తనాల అధీకృత డీలర్లు నకిలీ విత్తనాలు రైతులకు అమ్మిన యెడల సంబంధిత షాపు లైసెన్స్ రద్దుచేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదాన శిబిరం నిర్వహణ అభినందనీయం

ఒంగోలు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రవీంద్రనాథ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సిఐటియు రక్తదాన శిబిరాన్ని నిర్వహించటం అభినందనీయమని ఒంగోలు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం సిఐటియు, ఏపిఎంఎస్ఆర్‌యు కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ అధ్యక్షత వహించారు. రక్తదాన శిబిరాన్ని ఒంగోలు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ రవీంద్రనాథ్, బెతూన్ నర్సింగ్ హోం వైద్యులు డాక్టర్ ఎన్ ఉదయిని, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ చాపల వంశీకష్ణ ప్రారంభించారు. డాక్టర్ ఎన్.ఉదయిని, డాక్టర్ చాపల వంశీకష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయటం చాలా ముఖ్యమని, అత్యవసరమైన పరిస్థితులలో రక్తం దొరకక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆపదలో ఉన్న వారికి అవసరమైన రక్తం అందించటం మానవ ధర్మమని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, జిల్లా నాయకులు జివి కొండారెడ్డి, పి కల్పన, బంకా సుబ్బారావు, పి.ఆంజనేయులు, జివి రాగయ్య, ఉబ్బా ఆదిలక్ష్మి, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, నగర నాయకులు తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, జి.రమేష్, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, ఎపిఎంఎస్ఆర్‌యు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చిరంజీవి, కార్యదర్శి ఐవి.కష్ణమోహన్, నాయకులు జె.ఉదయ్‌కిరణ్, బి సురేంద్ర, నరసింహారావు, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మంగళగిరి నరసింహారావు, మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనను జయప్రదం చేయాలి

జాయింట్ కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఏపీ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బాపట్ల జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్ కోరారు. గవర్నర్ పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం జరిగే వ్యవసాయ విశ్వవిద్యాలయం 56వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొంటారని సంయుక్త కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పటిష్టమైన భద్రత కల్పించాలని సూచించారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. అత్యవసరమైన వైద్య సేవలకు వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గవర్నర్ పర్యటనలో కాన్వాయ్ వాహనాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగే కార్యక్రమాలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి.రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేసీ శ్రీధర్

దేవాదాయ మంత్రిని కలిసిన మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేవాదాయ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణ రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకం గా కలిశారు. నెల్లూరులోని మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని వారి స్వగహంలో కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఘనంగా సత్కరించి.. శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి ఆనంతో మాగుంట

ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలిసిన ఎంపీ మాగుంట

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నెల్లూరు కోటంరెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని ఎంపి మాగుంట కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా ఐదోసారి గెలుపొందిన సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని కోటంరెడ్డి బ్రదర్స్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

వెంకట్రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

గాండ్ల వెంకట్రావు ఆశయాల సాధనకు కృషి

వర్ధంతి సభలో వక్తలు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అణగారిన ప్రజలకు అండగా, కార్యకర్తల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గాండ్ల వెంకట్రావు ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఒంగోలు మల్లయ్య లింగం భవన్‌లో ప్రజా కళాకారుడు, పౌరహక్కుల నేత గాండ్ల వెంకట్రావు 11వ వర్ధంతి సభ మంగళవారం జరిగింది. తొలుత గాండ్ల వెంకట్రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి అరుణోదయ సాంస్కతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు, ప్రజా కళామండలి రాష్ట్ర నాయకులు కోటి, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ప్రముఖ వైద్యులు రాయపాటి ప్రసాద్‌రావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, అభ్యుదయ కళా సమితి నాయకులు గాండ్ల శ్రీనివాసరావు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్, సిపిఐ నగర కార్యదర్శి చౌదరి, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న మురళీకృష్ణ

బ్రెయిన్ ట్యూమర్ బాధిత చిన్నారికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా, పెద్దమట్లపూడికి చెందిన ఎల్‌వి.బాలకృష్ణ ఒక చిన్న చిరుద్యోగి. తన కూతురు జాహ్నవి ప్రమాదకరమైన బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో పోరాడుతోంది. తన కూతురికి వచ్చిన వ్యాధిని నయం చేసుకోవడానికి తన దగ్గర ఉన్న డబ్బులు సరిపోక మరియు ఇంటిని సైతం అమ్ముకొని హాస్పిటల్ ఖర్చులకు రూ.30 లక్షల పైగా ఖర్చు పెట్టారు. అయినా ఇంకా వ్యాధి నయం కాక డబ్బులు లేక దీనస్థితిలో ఉండి.. ఒంగోలులోని సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ గురించి తెలుసుకొని సహాయార్థం కోసం వచ్చారు. జాహ్నవికి మందుల ఖర్చుల నిమిత్తం సహాయం చేయడానికి స్పందించి వెంటనే ప్రవాస భారతీయులు శ్రీకాంత్ చౌదరి రూ.25 వేలు, మండవ గీత మిత్రులు రూ.41 వేల ఆర్థిక సహాయంతో మొత్తం రూ.66 వేలను సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ద్వారా అందజేశారు. సహాయం చేయడంలో మన ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ సర్దార్‌బాషా, కోసూరి శ్రీదేవి, జనసేవ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూముల రీసర్వేలో పేదలకు అన్యాయం

రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

ప్రజాశక్తి-రేపల్లె

భూముల రీ సర్వేలో కూడా పేదలకు అన్యాయం జరిగిందని, అధ్యయనం చేసి పేదలకు అన్యాయం జరగకుండా చూస్తామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంత పెద్ద బాధ్యత తనపై నమ్మకంతో ఉంచినందుకు సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. ఈ రాష్ట్రంలో ఎన్నో రెవెన్యూ పాలసీలు మారాయని, మెద్రాస్ రీజియన్ ఉన్నప్పుడు, తెలంగాణ ప్రాంతంలో నిజాం పరిపాలన ఉన్నప్పుడు, ఇంటిగ్రేషన్ ఆఫ్ స్టేట్ అయినప్పుడు పాలసీలు మారాయన్నారు. సక్రమంగా అమలు చేయాలనే లక్ష్యంతోనే అప్పటి ప్రభుత్వాలు పనిచేశాయని చెప్పారు. కానీ 2019-24 జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అన్యాయం జరిగేలాగా పాలసీలు తెచ్చారన్నారు. వీటిపై చాలా ఆరోపణలు ఉన్నాయని, తప్పకుండా అధ్యయనం చేసి పాలసీల మార్పునకు కారణం.. అమలు తీరు ఇవన్నీ కూడా అధికారులతో చర్చించి పేదల హక్కు పూర్తిగా వారికి కల్పించే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. చంద్రబాబు నాయుడు పరిపాలించే తీరు ఒక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. చంద్రబాబు యొక్క విజన్ పవన్ కళ్యాణ్ యొక్క ఆలోచన మోడీ అండతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందన్నారు. కేవలం కేంద్రం దగ్గరికి కేసుల కోసం పోయారే తప్ప రాష్ట్ర అభివద్ధి, సంక్షేమం కోసం వెళ్లలేదన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రకు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమర్ధ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివద్ధి చెందనుందని చెప్పారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏపీ ప్రజల సంక్షేమం, సమగ్రాభివద్ధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉందన్నారు. అతి తక్కువ సమయంలో అమరావతి, పోలవరం పూర్తవుతాయన్నారు. ఆంధ్రరాష్ట్ర పునర్నిర్మాణమే ఆశయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుడతానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం మరింతగా అభివద్ధి చెందనుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేరనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు హామీ ఇచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావును మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పెన్షనర్లకు ఒకటో తేదీన తప్పకుండా పెన్షన్ వస్తుందని, తన స్థాయిలో ఉండే పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో సమస్యలు ఉంటే ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘ నాయకులు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు బడే అంకిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కంచర్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు మన్నం హనుమంతరావు, సలహాదారులు డి.వెంకటేశ్వర్లు, మారెళ్ళ వెంకట్రావు, ఈసి మెంబర్లు చిల్లర శ్రీరామ మూర్తి, ఎన్ఎస్ ప్రభాకర్‌రావు, ఓవిఎస్ఆర్ ప్రసాద్, ఎన్.శరత్ బాబు, ఏ రత్నాకర్, బి.శేషయ్య పాల్గొన్నారు.

దామచర్లను సత్కరిస్తున్న పెన్షనర్లు

సెబ్ నుంచి ఎక్సైజ్‌లో కలపండి

మంత్రి డాక్టర్ స్వామిని కలిసిన సెబ్ సిబ్బంది

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయ విలేజ్ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని మంగళవారం నాడు శింగరాయకొండ సెబ్ పోలీసులు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ ఆర్.నరహరి, ఎస్ఐ దయాకర్, సిబ్బంది ఏ.బాలాజీరావు, కె.వెంకట్రావు, ఎస్.శ్రీనివాస్, షేక్.నాగూర్ మీరావలి కలిసి రాష్ట్ర మంత్రిగా నియమితులైన డాక్టర్ స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎక్సైజ్‌ను రెండు విభాగాలుగా విభజించి ఒకటి సెబ్‌గా మరొకటి ఎక్సైజ్‌గా చేశారని, దీనివల్ల ఇబ్బందులు జరుగుతున్నాయని వివరించారు. సెబ్‌లో ఉన్న వారిని ఎక్సైజ్‌లోకి మార్చాలని మంత్రి డాక్టర్ స్వామిని కోరారు. ఈ విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఐ నరహరి